క్లుప్తంగా

అన్నదానానికి విరాళం



విరాళం అందిస్తున్న భక్తులు

కొమురవెల్లి(సిద్దిపేట): కొమురవెల్లి మల్లికార్జునస్వామి నిత్యాన్నదానానికి రూ.50వేలను హైదరాబాద్ సుచిత్రకు చెందిన భక్తులు వల్లాల శ్రీకాంత్ రేవతి దంపతులు బుధవారం విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధానార్చకుడు మహదేవుని మల్లికార్జున్, ఆలయ సూపరింటెండెంట్ నీల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పరామర్శ



దుర్గుల్ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఎంపీ ప్రభాకర్‌రెడ్డి

మిరుదొడ్డి(దుబ్బాక): మండల పరిధిలోని ధర్మారంలో ఇటీవల పాడుబడిన బావిలో ట్రాక్టర్‌తో సహా పడిపోయి తీవ్ర గాయాల పాలై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న డ్రైవర్ దుర్గుల్‌ను ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి బుధవారం పరామర్శించారు. దుర్గుల్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను, బంధువులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యాన్ని అందించాలని అక్కడి డాక్టర్లను ఆయన కోరారు.

బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్‌పై విచారణ



విచారణ నిర్వహిస్తున్న ఎంపీడీఓ మధుసూదన్

కోహెడ(హుస్నాబాద్): ఎస్‌బీఐ బ్యాంక్ ఖాతాల ఫ్రీజ్‌పై ఎంపీడీఓ మధుసూదన్ విచారణ చేపట్టారు. వృద్ధాప్య పింఛన్ డబ్బులు పంట రుణాలకు మార్పిడి చేసే విధంగా బ్యాంక్ అధికారులు పలువురి లబ్ధిదారుల వ్యక్తిగత ఖాతాలను ఫ్రీజ్ చేసిన నేపథ్యంలో విచారణ చేపట్టారు. బ్యాంక్‌లో సుమారు 150 మంది పంట రుణాలు తీసుకున్నట్లు విచారణలో తెలింది. ఇందులో 26 మంది వృద్ధాప్య పింఛన్ లబ్ధిదారుల ఖాతాలను బ్యాంక్ అధికారులు ఫ్రీజ్ చేసినట్లు ఎంపీడీఓ గుర్తించారు. వెంటనే 26 మందికి సంబంధించిన ఖాతాలను ఫ్రీజ్ నుంచి తొలగించినట్లు పేర్కొన్నారు. కాగా పింఛన్‌దారులను ఇబ్బందికి గురి చేయొద్దని ఎంపీడీఓ బ్యాంక్ అధికారులకు సూచించారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి



అంబేడ్కర్ విగ్రహం వద్ద రవీందర్, తదితరులు

గజ్వేల్: అంబేడ్కర్ స్ఫూర్తితోనే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవీందర్ అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ అంబేడ్కర్ విగ్రహాన్ని బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని అందించడమే కాకుండా సమ సమాజాన్ని కాంక్షించిన బీఆర్ అంబేడ్కర్‌కు సీఎం కేసీఆర్ సముచిత గౌరవాన్ని అందించారని చెప్పారు. ఈ క్రమంలోనే దేశంలో అత్యంత ఎత్తయిన ఆ మహనీయుని విగ్రహాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారని తెలిపారు. అదేవిధంగా సచివాలయానికి కూడా ఆయన పేరును నామకరణం చేయడం గొప్ప పరిణామమని అభివర్ణించారు. భారీ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు కోసం ధర్నాలు, ఆందోళనలు చేసినా గత పాలకులు పట్టించుకోలేదని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు పెరిక స్వామి, శివ ఐలం, గొటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బక్కి లచ్చవ్వ కుటుంబాన్ని డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య బుధవారం పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందించారు. ఆయన వెంట ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్, వార్డుసభ్యులు నర్సింలు, స్వామి, బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్, రంజీత్‌లు ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ములుగు(గజ్వేల్): మండలంలోని వంటిమామిడిలో బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో బుధవారం పల్లె పల్లెకు ఓబీసీ–గడప గడపకూ బీజేపీ కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్, జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, నాయకులు రమేశ్‌యాదవ్, యాదగిరి, స్వామి, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం లేకుండా పనుల నిర్వహణ

- కొమురవెల్లి మండల సభలో సభ్యుల ఆగ్రహం
- ఎంపీపీతో వాగ్వాదం



మాట్లాడుతున్న ఎంపీపీ కీర్తన

కొమురవెల్లి(సిద్దిపేట): గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు తమ గ్రామ పంచాయతీకి సంబంధించిన పనులు తమకు తెలపకుండా చేస్తున్నారంటూ రాంసాగర్, అయినాపూర్ సర్పంచ్‌లు ఎంపీపీ తలారీ కీర్తనతో వాగ్వావాదానికి దిగడంతో సభ రసాభసాగా మారింది. బుధవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తలారి కీర్తన అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. సభ ప్రారంభం కాగానే వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. మండలంలోని వివిధ చెరువుల్లోని మట్టి వెంచర్లకు తరలివెళ్తున్న రెవెన్యూ అధికారులు పట్టించుకోవడం లేదని నాయబ్ తహసీల్దార్ వేణుగోపాల్‌ను అయినాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి నిలదీయగా.. మట్టి తరలింపు తమ దృష్టికి ఇప్పుడే వచ్చిందని మట్టి వెంచర్లకు తరలించిన వారిపై చర్యలు చేపడతామని నాయబ్ తహసీల్దార్ తెలిపారు. మండల సమాఖ్యలో సుమారు రూ.40 నుంచి రూ.50లక్షల వరకు అవినీతి జరిగిందని ఐకేపీ ఏపీఎం ప్రసాద్‌ను పలువురు సర్పంచ్‌లు అడగడంతో అలాంటిది ఏమీ జరగలేదని ఏపీఎం సభకు తెలిపారు. తాము వీ.డీ.సీ ఇస్తే అభివృద్ధి పనులను బీఆర్ఎస్ నాయకులతో ఎంపీపీ భర్త చేయిస్తున్నారని, సీపీఎం పార్టీ సర్పంచ్‌లమని మమ్మల్ని చిన్నచూపు చూస్తున్నారంటూ ఎంపీపీతో రాంసాగర్ సర్పంచ్ రవీందర్ వాగ్వావాదానికి దిగాడు. అవసరమైతే మండలంలోని సీపీఎం సర్పంచ్‌లందరం రాజీనామా చేస్తామని అన్నారు. ఎంపీడీవో అనురాధ జోక్యం చేసుకొని భవిష్యత్‌లో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా చూస్తామని చెప్పడంతో సమస్య సద్దుమనిగింది. అనంతరం ఎంపీపీ మండలముగా ఏర్పడిన అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపిన అధికారులు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సిద్దప్ప, వైస్ ఎంపీపీ రాజేందర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న నాయకులు

దుబ్బాకటౌన్: ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాటలు తప్పా నయాపైసా అభివృద్ధి పనులు చేయలేదని బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి ఎల్లారెడ్డి అన్నారు. బుధవారం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట వార్డుల్లో రూ.4.5కోట్లతో చేపడుతున్న బీటీరోడ్డు పనులను కౌన్సిలర్లు బాలకృష్ణగౌడ్, బత్తుల స్వామి, కనకయ్యలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి మంత్రి హరీశ్‌రావు, ఎంపీ ప్రభాకర్‌రెడ్డిల కృషితో మంత్రి కేటీఆర్ రూ.20కోట్లు మంజూరు చేయడంతో పనులు జరుగుతున్నాయన్నారు. మాయమాటలు చెప్పి ఉపఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు మున్సిపాలిటీకి చేసింది శూన్యమన్నారు. దుబ్బాక అభివృద్ధికి ఏం చేశావో కార్యకర్తలను అడిగితే చెబుతారని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు గన్నె భూంరెడ్డి, స్వామి, కృష్ణ, రాజిరెడ్డి, లచ్చయ్య ఉన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న నాయకులు

మర్కూక్(గజ్వేల్): గ్రామీణ ప్రాంత క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని చేబర్తి గ్రామంలో మహనీయుల జయంతోత్సవాలను పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసానికి దోహదం పడతాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, సర్పంచ్‌లు అశోక్, భాస్కర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీ నరేందర్, బీఆర్ఎస్ యూత్ నాయకులు జుబేర్, ఉపసర్పంచ్ స్వామి, తిరుపతి, ప్రభాకర్, నర్సింగరావు, హరిబాబు, చిన్నికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

వెల్దుర్తి(తూప్రాన్): అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా రోడ్డు వెడల్పులో భాగంగా ఇళ్లు, దుకాణాలు కోల్పోయిన బాధితులకు కేటాయించిన డబుల్ బెడ్రూంలకు సంబంధించి సర్టిఫికెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆడబిడ్డల పెళ్లిళ్లకు సీఎం అండగా నిలుస్తున్నారని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తూ నిరుపేదలకు ఆసరాగా నిలుస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ స్వరూపనరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, తూప్రాన్ ఆర్డీఓ శ్యాంప్రకాశ్, తహసీల్దార్ నాగవర్ధన్, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

తూప్రాన్: మండలంలోని మల్కాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ సురేష్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి బాటసారులు, గ్రామస్తుల దాహార్తిని తీరుస్తున్న పంచాయతీ పాలకవర్గాన్ని ఎస్ఐ అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ మన్నేమహాదేవి నవీన్, ఉపసర్పంచ్ ఆంజనేయులుగౌడ్, పంచాయతీ కార్యదర్శి మహేందర్‌రెడ్డి, పాలకవర్గ సభ్యులు, మెకిన్ యువత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పొట్లపల్లి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడి మృతి

హుస్నాబాద్‌రూరల్: మండలంలోని పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయ కమిటీ మాజీ అధ్యక్షుడు ఏలుగూరి శ్రీహరి(85) అనారోగ్యంతో బుధవారం మరణించినట్లు గ్రామస్తులు తెలిపారు. 1996 నుంచి 2011 వరకు ఆలయ కమిటీ కోశాధికారిగా విధులు నిర్వహించి, 2011 నుంచి 2018 వరకు కమిటీ అధ్యక్షుడిగా కొనసాగి ఆలయ అభివృద్ధికి కృషి చేశారు. గ్రామస్తులు శ్రీహరి సేవలను గుర్తుకు తెచ్చుకుంటున్నారు. రెండేళ్ల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ కరీంనగర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పేర్కొన్నారు.

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



వర్గల్: ఎంపీపీ, జెడ్పీటీసీలకు వినతిపత్రం అందజేస్తున్న కార్యదర్శులు



సిద్దిపేటరూరల్: నారాయణరావుపేటలో..



అక్కన్నపేటలో..

వర్గల్(గజ్వేల్): నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా బుధవారం వర్గల్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమ్మేళనంలో ఎంపీపీ జాలిగామ లత, జెడ్పీటీసీ బాలూయాదవ్, ఎంపీడీఓ మేరీ స్వర్ణకుమారి పాల్గొన్నారు. తమను రెగ్యులరైజ్ చేయాలని సీఎం కేసీఆర్‌ను కోరుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీపీ లత, జెడ్పీటీసీ బాలూయాదవ్‌కు వినతిపత్రం అందజేశారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండల కేంద్రంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీపీ మాలోతు లక్ష్మి ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీఓ కవికుమార్, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు, ఉప సర్పంచ్‌ల ఫో రం మండలాధ్యక్షుడు మాలోతు నరసింహనాయక్, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు, మోహన్‌నాయక్, లక్ష్మీకాంతారావు, సతీష్, సుభాష్, కార్యదర్శులు ఉన్నారు.

కొమురవెల్లి(సిద్దిపేట): జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సేవలు మరువలేనివని ఎంపీపీ తలారి కీర్తన అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో పంచాయతీ కార్యదర్శులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్‌రెడ్డి, ఎంపీడీవో అనురాధ, ఎంపీవో మంజుల, కరుణాకర్, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు లోకేష్‌రెడ్డి, కిరణ్, సతీష్, మురళి, అనూష, పంచాక్షరి, వీణా, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: పంచాయతీ కార్యదర్శులు దుబ్బాక ఎంపీపీ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కరశర్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ జ్యోతికృష్ణ, ఎంపీఓ నరేందర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు చందసాగర్ తదితరులు పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్: తమను రెగ్యులర్ చేయాలని నారాయణరావుపేట, రూరల్ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు శ్రీదేవిచందర్‌రావు, బాలకృష్ణ, వైస్ ఎంపీపీలు యాదయ్య, సంతోష్‌కుమార్, ఎంపీడీఓ సమ్మిరెడ్డి, మురళీధర్‌శర్మ, ఎంపీఓలు హరి, శ్రీనివాస్, జేపీఎస్‌లు యాదగిరి, సంధ్య, మానస, శ్వేత, అరుణ, శ్రీధర్, అబ్దుల్‌గౌస్, నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): నంగునూరు మండల పంచాయతీ కార్యదర్శులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో రవి, విజయకుమార్, రాజేందర్‌రెడ్డి, చంద్రకళ, సురేశ్‌రెడ్డి, శ్రీకాంత్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణం



కల్యాణం జరిపిస్తున్న బ్రాహ్మణులు

కొండపాక(గజ్వేల్): మండల పరిధిలోని దుద్దెడలో గల మహిమాన్వితమైన వేణుగోపాలస్వామి సహిత వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం అలివేలిమంగ పద్మావతి సహిత వేంకటేశ్వరస్వామి కల్యాణం కనుల పండువగా జరిగింది. స్వయంభూ శంభు ఆలయం నుంచి వేంకటేశ్వరస్వామి ఎదుర్కోలు నిర్వహించారు. బ్రాహ్మణులు త్రిపాటి నారాయణమూర్తి శర్మ, కోట శ్రీనివాసశర్మ, వేలేటి రామకృష్ణశర్మల మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. దాతలుగా మంచాల శ్రీనివాస్ విజయలక్ష్మి దంపతులు వ్యవహరించారు. కల్యాణం అనంతరం మహిళలు ఒడిబియ్యాన్ని, పసుపు, కుంకుమలను సమర్పించుకున్నారు. మూలమంత్ర హవనం పూర్ణాహుతితో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. కార్యక్రమంలో సర్పంచ్ ఆరెపల్లి మహాదేవ్‌గౌడ్, ఎంపీటీసీ గురజాడ బాలాజీ, నాయకులు గోపాల్‌రెడ్డి, వడ్లకొండ శ్రీనివాస్, పబ్బోజు రాజయ్య, అమిరిశెట్టి వెంకటేశం, గొనె శ్రీనివాస్, చింతకింది రఘు, జంగిటి బాబు, నుంచు ఉపేందర్, శివాజీ, పెద్ది నర్సయ్య, పెద్ది శ్రీనివాస్, నర్ర దేశాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు



చర్లఅంకిరెడ్డిపల్లిలో స్టీల్ బ్యాంక్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



తిగుల్‌నర్సాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రతాప్‌రెడ్డి

చిన్నకోడూరు(సిద్దిపేట): రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తూ ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో విశ్వాసం పెంచిందని జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని పెద్దకోడూరు, చర్లఅంకిరెడ్డిపల్లి గ్రామాల్లో ఆమె కంటి వెలుగు శిబిరం ప్రారంభించారు. అదేవిధంగా గ్రామాల్లోని స్టీల్ బ్యాంకులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి పేదవాడికి వైద్యం అందేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మంత్రి హరీశ్‌రావు చొరవతో వైద్యరంగంలో నేడు ఎన్నో విప్లవాత్మక మార్పులు జరిగాయన్నారు. కంటి వెలుగుతో నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు కనిపిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వనిత, ఎంపీపీ ఉపాధ్యక్షుడు పాపయ్య, సొసైటీ చైర్మన్ కనకరాజు, రైతుబంధు జిల్లా సభ్యుడు వెంకటేశం, సర్పంచ్‌లు లింగం, స్వర్ణలత, ఎంపీటీసీ సాయన్న, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ సోమిరెడ్డి, వైద్యులు పాల్గొన్నారు.

పైలేరియా కిట్లు పంపిణీ

మండల పరిధిలోని పెద్దకోడూరులో బుధవారం బోధకాలు వ్యాధిగ్రస్తులకు పైలేరియా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఏఎంసీ చైర్మన్ కొండం వనితలు మాట్లాడుతూ.. అవగాహనతోనే పైలేరియా వ్యాధి నివారించవచ్చన్నారు. బోధకాలుపై అనుమానాలు వస్తే వెంటనే పీహెచ్‌సీల్లో వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కామిని శ్రీనివాస్, సర్పంచ్ బట్టు లింగం, ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): ఆరోగ్య తెలంగాణ సీఎం కేసీఆర్ లక్ష్యమని అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రజితరమేశ్, ఎంపీటీసీ కావ్యదుర్గయ్య,నాయకులు స్వామి, మహేశ్, లింగం, లక్ష్మన్, రాజు పాల్గొన్నారు.

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యాక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. బుధవారం మండలంలోని కడవేర్గు గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ కొమ్ముల స్వప్నతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, పీఏసీఎస్ వైస్ చైర్మన్ తాళ్లపల్లి నర్సయ్య, మండల కో–ఆప్షన్ సభ్యుడు ఎండీ.నాజర్, వార్డుసభ్యులు రమేశ్, నరేశ్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సిద్దులు, యూత్ అధ్యక్షుడు అనిల్, ఏఎన్ఎం రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

తొగుట(దుబ్బాక): మండలంలోని గుడికందుల గ్రామంలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని సర్పంచ్ మల్లయ్య, పీఏసీఎస్ చైర్మన్ హరికృష్ణారెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొమురయ్య, పీహెచ్‌సీ వైద్యుడు రాధాకిషన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

దుబ్బాకరూరల్: మండలంలోని పోతారం, నర్లెంగడ్డలో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ కొత్త పుష్పలతకిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్‌రెడ్డి, ఎంపీడీఓ భాస్కరశర్మ, ఏఎంసీ చైర్మన్ జ్యోతికృష్ణ, వార్డుసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతకు నిదర్శనం ఇఫ్తార్



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): ఇఫ్తార్ విందులో హరిహర రెసిడెన్సీ కాలనీవాసులు



దుబ్బాకలో..

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): కాలనీవాసుల ఐక్యతకు నిదర్శనం ఈ ఇఫ్తార్ విందు అని హరిహర రెసిడెన్సీ కాలనీ ముస్లిం నాయకుడు నసీరుద్దీన్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రెసిడెన్సీ కాలనీలో ఇఫ్తార్ విందు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నసీరుద్దీన్ మాట్లాడుతూ.. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన కాలనీవాసులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఇదేవిధంగా కాలనీ వాసులందరం ఐక్యతతో ముందుకెళ్తే బాగుంటుందన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సత్యంగౌడ్, కాలనీ ప్రధాన కార్యదర్శి గణపతి సంతోష్, కోశాధికారి కొమురవెల్లి ఐలయ్య, కమిటీ సభ్యులు ఆకుల సత్యనారాయణ, సల్లారం మల్లారెడ్డి, ద్యావడి శ్రీధర్‌రెడ్డి, కొలుపుల రాములు, రాధాకృష్ణ, భాష్యం తిరుపతిరావు, తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకటౌన్: దుబ్బాక పట్టణంలోని జామా మజీద్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ఏర్పాటే చేశారు. ఈ సందర్భంగా ముస్లింలు నమాజులో పాల్గొని అనంతరం ఇఫ్తార్ విందు స్వీకరించారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఖలీల్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రొట్టె రాజమౌళి, గుండెల్లి ఎల్లారెడ్డి, గన్నె భూంరెడ్డి, పులిగారి ఎల్లం, లొంక లచ్చయ్య, చాంద్‌మియా తదితరులు ఉన్నారు.

పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలి



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జేఏసీ, అఖిలపక్ష నాయకులు

చేర్యాల(సిద్దిపేట): పెంచిన ఇంటి పన్నుల తగ్గింపు అంశంపై మున్సిపల్ పాలకవర్గానికి చిత్తశుద్ధి లేదని జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్ అన్నారు. బుధవారం స్థానిక వాసవి గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఈ నెల 21న చేపట్టనున్న వంటా–వార్పు కార్యక్రమ కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అఖిల పక్షం, జేఏసీ ఆధ్వర్యంలో పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు, బంద్‌లు చేసినా మున్సిపల్ పాలకవర్గం, అధికార యంత్రాంగం స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. వంటావార్పు కార్యక్రమానికి పట్టణ ప్రజలు, వర్తక వాణిజ్య వర్గాలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, రిటైర్డ్ ఉద్యోగ, ఉపాధ్యాయులు, సీనియర్ సిటిజెన్స్ హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జేఏసీ, అఖిల పక్ష నాయకులు మల్లారెడ్డి, ఆగంరెడ్డి, శ్రీనివాస్, అశోక్, బీరయ్య, నర్సింగరావు, యాదయ్య, లింగం, నర్సింహారెడ్డి, సత్యనారాయణ, భిక్షపతి, చిరంజీవులు, నారాయణరెడ్డి, భూమయ్య, రాజిరెడ్డి, వెంకట్‌మావో, నాగరాజు, సుదర్శన్, అరుణ్, రంజిత్‌రెడ్డి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం



బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎంపీపీ మానస

హుస్నాబాద్‌రూరల్: గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. బుధవారం జిల్లెలగడ్డ, మీర్జాపూర్ గ్రామాల మధ్య నిర్మించనున్న బ్రిడ్జి పనులకు భూమిపూజ చేశారు. రెండు గ్రామాల మధ్య బ్రిడ్జి నిర్మిస్తే 10 గ్రామాల ప్రజలకు హన్మకొండ వెళ్లేందుకు దూరం తగ్గుతుందన్నారు. బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం రూ.48లక్షలు మంజూరు చేసిందన్నారు. గిరిజన రైతులు పండించిన సరుకులను నేరుగా పట్టాణలకు తీసుకెళ్లేందుకు అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఆర్‌డీఈ వాసుదేవారెడ్డి, ఏఈ స్నేహ, సర్పంచ్‌లు లావుడ్య స్వరూప, తరాల లత తదితరులు పాల్గొన్నారు.

కవులకు సన్మానం



బెజ్జంకి గ్రంథాలయంలో కవులను సన్మానిస్తున్న ఎంపీపీ, సర్పంచ్‌లు

బెజ్జంకి(సిద్దిపేట): రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆదేశాల మేరకు బెజ్జంకి గ్రంథాలయంలో బుధవారం కవులు పుల్లూరి ప్రభాకర్, తప్పెట ఓదయ్య, రాజమల్లులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల నిర్మల, సర్పంచ్ ద్యావనపెల్లి మంజుల, ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ చంద్రయ్య, లింగాల లక్ష్మన్, నవీన్‌రెడ్డి, రవి, శంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

నంగునూరు(సిద్దిపేట): గ్రంథాలయాల్లో పాఠకుల సంఖ్య పెరగాలని లైబ్రేరియన్ ఉమాపతి అన్నారు. బుధవారం కవి కల్లూరి యాదయ్య, రచయిత సొప్పరి రాములును సన్మానించారు. కార్యక్రమంలో పెంటయ్య, సుధాకర్, ఉమాకాంత్, కనకరాజు, సుధాకర్ పాల్గొన్నారు.